క్లుప్తంగా

పండ్ల పంపిణీ

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడేనికి చెందిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి మారపాక రమేష్ కరుణాపురంలోని అనాథ ఆశ్రమంలో పిల్లలకు శుక్రవారం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. జక్కుల బాలకృష్ణ, ఎర్రబెల్లి జీవన్‌కుమార్ పాల్గొన్నారు.

సీఐని కలిసిన ఐఎన్‌టీయూసీ నేతలు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సట్ల రాజును ఐఎన్‌టీయూసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం ఐలేష్ తదితరులు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కలిసిన వారిలో ఐఎన్‌టీయూసీ ఘన్‌పూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కొంటిరెడ్డి పెద్దిరెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం శ్రీధర్‌పటేల్, కోశాధికారి గబ్బెట సుధాకర్, జేఎల్‌ఎం నాగరాజు ఉన్నారు.

భారీ బహిరంగ సభ

పాలకుర్తి: పాలకుర్తి నియోజకవర్గంలో సుమారు 10 వేల మందిని సమీకరించి జనసేన ఆధ్వర్యంలో త్వరలో బహిరంగ సభ నిర్వహిస్తామని నియోజకవర్గ నేత నగేష్ తెలిపారు. శుక్రవారం గుడివాడ చౌరస్తాలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నాకు పాలకుర్తి నుంచి పోటీ చేయడానికి అవకాశం ఉందని అన్నారు. పాలకుర్తికి త్వరలో వారాహి యాత్ర ఉంటుందని అన్నా రు. కార్యక్రమంలో జనసేన నాయకులు సతీష్, జలకం శివకుమార్, ఈదునూరి సతీష్, ఈదునూరి మహేష్ పాల్గొన్నారు.

ఓటర్లు ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

లింగాలఘణపురం: ఓటర్లు ఓటుహక్కు వినియోగంలో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సాధిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సాధిక్ అలీ కోరారు. శుక్రవారం మండలంలోని కుందారంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేలుకో..ఏలుకో..అనే కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ డబ్బు, మద్యం, కులం, మతం పేరుతో ఓట్లు సాధించుకోవచ్చనే నాయకులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు.

19న బహుజన బతుకమ్మ

పాలకుర్తి: బహుజన బతుకమ్మ సమాజంలోకి తీసుకొని వస్తున్న సందర్భంగా 19న సాయంత్రం బతుకమ్మ పండుగను నిర్వహించడం జరుగుతుందని న్యాయవాది సాధిక్ అలీ అన్నారు. శుక్రవారం బమ్మెరలో జరిగే పండుగ వేడుకల్లో ముఖ్య అతిథి అరుణోదయ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే పండుగకు విమలక్క హాజరవుతున్నారని అన్నారు. శుక్రవారం ఉదయం గ్రామంలోని మహిళలు, యువత కలిసి బతుకమ్మ ఉత్సవాల ఫొటోను ఆవిష్కరించారు. ప్రముఖులు గంగు నవీన్ శర్మ, బొబ్బల శ్రీనివాస్, సోమ సత్యం, బుజంగం, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పశుసంపదపై దృష్టి పెట్టాలి

పాలకుర్తి టౌన్: పశు సంపదపై రైతులు దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల పశువైద్యాధికారి ఎం.శశాంక్‌రెడ్డి రైతులను అన్నారు. శుక్రవారం మండలంలోని అయ్యంగారిపల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 72 పాడి పశువులకు గర్భకోశ చికిత్స నిర్వహించి, ఉచిత మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి పాల్గొన్నారు.

అన్నదానం

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక లయన్స్‌క్లబ్ పూర్వపు అధ్యక్షుడు డాక్టర్ ఎం.కరుణాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా డివిజన్ కేంద్రంలో క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 300 మందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా శివునిపల్లి అతిథిగృహం వద్ద 50 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు ఇవాన్‌జాన్, ఆమంచ నిర్మల, మంజులరెడ్డి, ఆమంచ మధుసూదన్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కడియం'ను గెలిపిద్దాం

రఘునాథపల్లి: మండల సర్వతోమాభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లి క్లస్టర్‌లోని రామన్నగూడెం, కోడూర్‌లో ఆయన కార్యకర్తల సమావేశాల్లో బూత్ కమిటీలను నియమించారు. కార్యక్రమంలో అంజయ్య, ప్రభాకర్, గైని శ్రీనివాస్, గట్టయ్య, రాజు, కర్ణాకర్, శివప్రసాద్, భాస్కర్, అంజయ్య, రంజాన్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

జనగామ రూరల్: ఈనెల 15,16,17 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే డీటీఎఫ్ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఇప్ప రాంరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఉన్నత పాఠశాలలో 5వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ కోలాహలం

- తంగేడు, గునుగు పూల అమ్మకాలు
- జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ రద్దీ
- జోరుగా వ్యాపారాలు

జనగామ: తెలంగాణ సంప్రదాయ వేడుకల్లో ఒక్కటైన బతుకమ్మ, దసరా పండుగల సీజన్‌తో శుక్రవారం జిల్లా కేంద్రం సందడిగా మారిపోయింది. అడవిపూల అమ్మకాలు జోరందుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పూలను తీసుకొచ్చిన కార్మికులు వాటితో ఉపాధి పొందుతున్నారు. వస్త్ర దుకాణాలు, రంగుల షాపులు మహిళలతో కిక్కిరిసిపోయాయి. నేటి నుంచి ఆరంభమయ్యే బతుకమ్మ వేడుకల నేపథ్యంలో నేల చామంతి, తంగేడు, గునుగు, గడ్డిపూలను సేకరించేందుకు చిన్నారులు అడవిబాట పట్టారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు, వ్యవసాయం సాగు పెరగడంతో పూలకు కొరత ఏర్పడింది. బంతి పూలు కిలో రూ.60 ధర పలుకుతుండగా, చామంతి, ఇతర పూలకు సైతం డిమాండ్ ఉంది.



తోటలో బంతిపూలు కోస్తున్న కార్మికులు

జోరందుకున్న వ్యాపారాలు

సీజన్ ప్రారంభం కావడంతో పట్టణం జనంతో కిక్కిరిసి పోయింది. కిరాణ సరుకులతో పాటు కొత్త బట్టలు, బంగారు ఆభరణాలు, ఎంపోరియం ఇలా కొనుగోలు చేసేందుకు జిల్లా నలుమూలల నుంచి వేలాది కుటుంబాలు జనగామకు వస్తున్నారు. దీంతో రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు రహదారులు జనంతో నిండిపోవడంతో ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.

ఆర్టీసీకి ఫుల్‌జోష్

హైదరాబాద్, కర్ణాటక, ముంబై, ఇతర మహానగరాలు, పట్టణాల నుంచి బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని తరలివస్తున్న కుటుంబాలతో ఆర్టీసీ బస్టాండు రద్దీగా మారింది. ప్రయాణీల రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపిస్తోంది. జనగామ డిపో నుంచి ఉప్పల్, హనుమకొండ, సూర్యాపేట, సిద్దిపేట, పాలకుర్తితో పాటు ఆయా మండలాలకు రెగ్యులర్‌తో పాటు రద్దీకి అనుగుణంగా ట్రిప్‌లను పెంచాలనే దానిపై పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు.



బంతి, చామంతి పూల కొనుగోలు



ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

పోలీసుల నిఘా

పండగల సమయంలో ప్రయాణికులతో రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండుతో పాటు రైల్వేస్టేషన్, నెహ్రూపార్కు, సూర్యాపేట,హైదరాబాద్‌రోడ్డు, తదితర ప్రాంతాల్లో పోలీసులు నిఘా పెంచారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

ముందస్తు సంబురాలు

జనగామ: పట్టణంలోని హైదరాబాద్‌రోడ్డు ఏకశిల పబ్లిక్ స్కూల్‌తో పాటు ఆయా వార్డుల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ పండగతో పాటు బొడ్డెమ్మకు వీడ్కోలు పలికారు. తీరొక్కపూలతో తయారు చేసిన బతుకమ్మలతో ఆటలు ఆడుతూ సంబురాలు జరుపుకున్నారు.

జనగామ రూరల్: పట్టణంలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులు ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాలలో బతుకమ్మ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య అందజేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సూలేమాన్, రవిప్రసాధ్,రాజే ష్‌కుమార్, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ నర్సయ్య

బాలయేసు పాఠశాలలో..

దేవరుప్పుల : తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని స్థానిక బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఆధ్వర్యంలో జనగామ–సూర్యాపేట రహదారిపై బాలికలు బతుకమ్మలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో పెతరామాస, సద్దుల బతుకమ్మ విశిష్టతలను తెలిపే ఆటపాటలతో అలరించారు. ఫాదర్ దీలీప్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు, యువతులు అత్యంత ఇష్టపడే బతుకమ్మ ఆట భావితరాలకు అందించేలా కొనసాగించాలని సూచించారు. జూనియర్ కళాశాలలో ప్రిన్సి పాల్ రాపోలు ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



చౌరస్తాలో బతుకమ్మ ఆడుతున్న బాలికలు

ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనం

చిల్పూరు: తొమ్మిది రోజుల పాటు ఘనంగా బొడ్డెమ్మను ఆడిన మహిళలు శుక్రవారం రాత్రి నిమజ్జనం చేశారు. మండలంలోని వంగాలపల్లిలో బీఆర్‌ఎస్ నాయకురాలు గై మౌనికరాజు, అంగన్‌వాడీ టీచర్ అర్కాల భాగ్యలక్ష్మిల ఆధ్వర్యంలో ఆడి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సత్తువాణి, నూనె స్వప్న, రాణి, లత పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : మండలంలోని కూనూర్‌లో బొడ్డెమ్మ ముగింపు వేడుకలను మహిళలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు, చిన్నారులు బొడ్డెమ్మ పండుగను నిర్వహిస్తారు. దుర్గమ్మ కాలనీ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు బొడ్డెమ్మను నిర్వహించారు. అనంతరం నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు.



చిల్పూరు : బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

పాలకుర్తి టౌన్: పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలే పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయని పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝూన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గూడూరు గుడికుంట్ల తండాకు చెందిన సుమారు 250 మంది బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, మాజీ ఎంపీపీ శ్రీని వాస్, తిరుమలగిరి సర్పంచ్ పుల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

కొడకండ్ల : ఇచ్చిన మాటకు కట్టుబడేది కాంగ్రెస్ మాత్రమేనని ప్రజలు ఎనలేని ఆదరణ చూపుతున్నారని, కాంగ్రెస్ సునామిలో బీఆర్‌ఎస్ పతనం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝూన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రామవరం గ్రామానికి చెందిన 20 మంది యువకులు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మహేందర్‌యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు సారయ్య, పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే అర్హులైన పేదలు, రైతులు, మహిళలు, యువతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని రిటైర్డ్ ప్రొఫెసర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గాదె దయాకర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. కాంగ్రెస్ నుంచి ఎవ్వరికి అవకాశం వచ్చినా పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు గాదె రాములు, భాస్కర్, అబ్రహం, శ్రీనివాస్, పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీ మండల ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి కోరారు. మండలంలోని రఘునాథ్‌పల్లిలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, జిల్లా నాయకులు బాబు, సత్యనారాయణరెడ్డి, చిరంజీవి, డానియల్, ఎల్లగౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, కోమల్, పాల్గొన్నారు.



పాలకుర్తి టౌన్ : ఝూన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల : కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం యువత పాటుపడాలని యూత్ మండల అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని నల్లకుంట తండాలో మండల యూత్ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జాటోత్ శ్రీను, ఉపాధ్యక్షుడిగా బానోతు రవి, ప్రధాన కార్యదర్శిగా బానోతు సాయి, కార్యదర్శిగా జాటోత్ సుమన్, కోశాధికారిగా బానోతు సుమన్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీను,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు, ఇప్ప పృథ్వీరెడ్డి, ఎస్టీ సెల్ మండల యూత్ అధ్యక్షుడు గుగులోతు నరేందర్ నాయక్, వేణు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు



పాలకుర్తి టౌన్ : మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పాలకుర్తి టౌన్: రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిర్వహణకు సహకరించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ నాయకులు ప్రచార వాహనాలతో పాటు సభలు, సమావేశాలు, ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకో వాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలపై రాజకీయ పార్టీల ప్రచారాలు నిర్వహించవద్దని సూచించారు. వికలాంగులకు, వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఈనెల 8 వరకు అవకాశం కల్పించామని తెలిపారు. ఫిర్యాదుల కోసం 1950తో పాటు, 8716293571 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చాయని తెలిపారు. సమావేశంలో ఏఆర్‌ఓ తీరందాస్ వెంకటేశం, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఫహీమా, ఎన్నికల డీటీ రామారావు, ఆర్‌ఐలు వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలు బాధ్యతగా పనిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్నికల్లో బూత్ లెవల్ అధికారుల (బీఎల్‌ఓ) పాత్ర కీలకమైనదని, నియమావళికి అనుగుణంగా బాధ్యతతో పనిచేయాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డీఓ వాసం రామ్మూర్తి అన్నారు. వివిధ మండలాలకు చెందిన బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లకు ఎన్నికల నిర్వహణపై స్థానిక విద్యాజ్యోతి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమాన్ని శుక్రవారం విద్యాజ్యోతి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. గ్రామం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయినవారు, డబుల్ ఓట్లు ఉన్నవారు, మృతి చెందిన ఓటర్ల వివరాలతో జాబితా తయారు చేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్, ఆర్‌ఐలు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సిద్ధం కావాలి



లింగాలఘణపురం: సీపీఎం బలోపేతానికి పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గత రెండు రోజులుగా మండల కేంద్రంలో జరుగుతున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిత్యం ప్రజాసమస్యలపై పోరాడే సీపీఎంకు ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందని, కార్యకర్తలు పార్టీ చేపట్టే ప్రజాపోరాటాలను, సాధించిన ఫలితాలను వివరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, సీపీఎం మండల కార్యదర్శి దేవదానం, మండల కమిటీ సభ్యులు శంకరయ్య, ఉప్పలయ్య, సమ్మయ్య, నాయకులు శ్రీనువాసు, కుమార్, రవి, భాస్కర్, భిక్షపతి, సుధాకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీని ఆదరించండి

జనగామ: సాధారణ ఎన్నికల్లో వైఎస్‌ఆర్ టీపీ తరుపున జనగామ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి శుక్రవారం దరఖాస్తు చేసుకున్నాడు. పార్టీ అధినేత షర్మిల ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయంలో పార్టీ అధికార ప్రతినిధి పిట్ట రామిరెడ్డికి దరఖాస్తు అందించానని తెలిపారు. ఆయన వెంట ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు శ్రీ కాంత్, నరేష్, భద్రయ్య, టి.రవి, రామకృష్ణారెడ్డి, ప్రశాంత్ ఉన్నారు.

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

బచ్చన్నపేట : జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని వైఎస్సార్‌టీపీ నాయకుడు బొడ్డు ప్రవీణ్ అన్నారు. శుక్రవారం నామినేషన్ పత్రాన్ని ఇడుపులపాయలోని వైఎస్ ఘాట్ వద్ద ఉంచి మొక్కుకున్నారు.

పాలకుర్తి టౌన్: నియోజవర్గంలో వైఎస్సార్ టీపీ పోటీ చేస్తుందని ప్రజలు అండగా ఉండి ఆదరించాలని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ నాయకులు, ఓయూ ఉద్యమ నేత లాకవత్ విజయ్‌నాయక్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో అధికార పార్టీకి గుబులు పుట్టించి పోటీ పడి సుమారు 6 వేల ఓట్లతో మూడో స్థానంలో నిలిచామని తెలిపారు.



బచ్చన్నపేట: ఇడుపులపాయలోని వైఎస్ విగ్రహం వద్ద నామినేషన్ పత్రంతో నాయకుడు ప్రవీణ్

సంక్షిప్త సమాచారం

పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ బిడ్డనే



జనగామ రూరల్: జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ బిడ్డనే అని పల్లాను విమర్శించే స్థాయి లేని వారు కొంతమంది అవాకులు చవాకులు మాట్లాడడం సరికాదని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. శుక్రవారం జనగామలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల మాదిరిగా జనగామను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వచ్చారన్నారు. ఈనెల 16న జనగామలో ముఖ్యమంత్రి లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఇంటికో మనిషి వచ్చి ప్రతిపక్షాలు భయపడేలా చేయాలన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు గుర్రాల లక్ష్మణ్ మాతృమూర్తి చంద్రమ్మ (65) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పార్టీ నాయకులతో కలిసి గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.కుమార్‌గౌడ్, సర్పంచ్ కొయ్యడ మల్లేష్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, ఉన్నారు.

సర్పంచ్ కూతురుకు ఇంజనీరింగ్ పట్టా

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి సర్పంచ్ ఏదునూరి రవీందర్–రమాదేవిల కూతురు నవ్య ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్ పూర్తి చేసి శుక్రవారం పట్టా పొందింది. హైదరాబాద్‌లోని ఎంవీఎస్‌ఆర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పట్టా అందుకుంది.

దళితులను ఓట్లడిగే హక్కు బీఆర్‌ఎస్‌కు లేదు

స్టేషన్‌ఘన్‌పూర్: దళితబంధు ఇస్తానని దళితులను దగా చేసిన బీఆర్‌ఎస్ నేతలకు నియోజకవర్గంలో దళితులను ఓట్లు అడిగే హక్కు లేదని కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దళితబంధు ఆపిన నాయకులెవ్వరని, ఇంతవరకు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేశం, శ్రీను, పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

దేవరుప్పుల : ఓ మహిళపై అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.శ్రవణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ధారావత్ తండా పరిధి గోప్యానాయక్ తండాకు చెందిన ఓ గిరిజన మహిళను సింగరాజుపల్లికి చెందిన ఇప్ప పృథ్వీరెడ్డితో పాటు మరొకరు ఇంటికెళ్లి అసభ్యకరంగా బాధితురాలు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

బైక్ అదుపు తప్పి ఇద్దరికి గాయాలు

బచ్చన్నపేట: బైక్ అదుపు తప్పి కిందపడిన ఘటనలో ఇద్దరికి గాయాలైన సంఘటన స్థానిక ఎస్‌ఆర్ పెట్రోల్‌పంపు ఎదుట శుక్రవారం జరిగింది. మండలంలోని తమ్మడపల్లికి చెందిన దొమ్మాట రవి, చిన్నరామన్‌చర్లకు చెందిన గుండని కిష్టయ్యలు పనిమీద బచ్చన్నపేటకు బైక్‌పై వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తుండగా రోడ్డు కింద బైక్ పడడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జనగామ ఆసుపత్రికి తరలించారు.

రేపు చిల్పూరులో ముదిరాజ్ మహాసభ

చిల్పూరు: మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక, మహాసభ ఈనెల 15న నిర్వహించనున్నట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య తెలిపారు. మండల కేంద్రంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ఆదేశాల మేరకు మండలంలో పాత ముదిరాజ్ సంఘం కమిటీలను రద్దు చేయడం జరిగిందన్నారు.

సరైన పత్రాలు లేకుంటే కేసు

చిల్పూరు: వాహనాల్లో డబ్బు, నగలతో ప్రయాణించే వారు వాటికి సరైన పత్రాలు ఉండాలని లేని పక్షంలో వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ సమీపంలో శుక్రవారం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు.

చర్యలు తీసుకోవాలి

దేవరుప్పుల : ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్ర భావితం చేసేలా మంత్రి దయాకరావు పేరిట ఇంటింటా ఇస్తున్న టిఫిన్‌బాక్స్, వాటర్‌బాల్స్ బ్యాగుల పంపిణీపై బీఆర్‌ఎస్ నాయకులపై ఎన్నిక కమిషన్ చర్యలు తీసుకోవాలని ఉస్మానియా జేఏసీ సభ్యులు, కాంగ్రెస్ యువజన నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ధారావత్ తండాలో బీఆర్‌ఎస్ నాయకులు, సర్పంచ్ గేమా నాయక్ ఆధ్వర్యంలో ఎన్ని కల కోడ్ ఉల్లంఘించి గ్రామస్తులకు మంత్రి దయాకర్‌రావు ఫొటోతో ఉన్న టిఫిన్ బాక్సులు, వాటర్ బా టిల్స్, బ్యాగులు పంపిణి చేశారన్నారు. ఈ విషయమై సదరు ఫొటోలు, వీడియోలు సీ–విజిల్ అప్లికేషన్ ద్వారా ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. స్పందించిన జిల్లా ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు వెంటనే సంఘటన జరిగిన గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులను విచారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు యాదగిరి, రవీందర్, కిరణ్, బికోజీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అవకాశం కల్పించాలి

తరిగొప్పుల: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సరళిని ఫొటోలు, వీడియో తీయడానికి మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్‌కి అవకాశం కల్పించాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు అసోసియేషన్ మండల అధ్యక్షుడు నాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ నాగదివ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలో 18 మంది ఫొటో, వీడియో గ్రాఫర్స్ ఉన్నామని, ఇతర మండలానికి చెందిన వారికి కాకుండా తరిగొప్పుల మండలానికి చెందిన వారికే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి యాదగిరి, సుధాకర్, బైరి సాయి కుమార్, కుమార్, తిరుమలేష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc., LLB.
Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony, JANGAON, Dist: Jangaon, Cell: 9848430926


బహిరంగ ప్రకటన

Missing Certificate 13-10-2023

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc., LLB.
Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony, JANGAON, Dist: Jangaon, Cell: 9848430926

కేంద్రమంత్రిని కలిసిన చైర్మన్


బచ్చన్నపేట : వాస్విక్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ కేంద్ర హోంశాఖ మంత్రి అజయ్‌కుమార్ మిశ్రాను శుక్రవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నరేష్‌కుమార్ మాట్లాడుతూ ఫౌండేషన్ తరపున చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి మంత్రికి వివరించామని అన్నారు. సంస్థకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డు రావడంపై మంత్రి అభినందనలు తెలిపారన్నారు. నవంబర్‌లో ఫౌండేషన్ 4వ వార్షికోత్సవ ఉత్సవాలకు మంత్రిని ఆహ్వానించామన్నారు. కలిసిన వారిలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు హేమంత్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ జనరల్ సెక్రటరీ శివ, ఇంటలిజెన్స్ బ్యూరో అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్, రాజు , తదితరులు ఉన్నారు.



కేంద్ర మంత్రి అజయ్‌కుమార్‌ను కలిసిన చైర్మన్ నరేష్‌కుమార్

పురిటిగడ్డపై మమకారం

లింగాలఘణపురం: మండల పరిధి వడిచర్లకు చెందిన మోతె మాధవరెడ్డి తన తండ్రి మోతె మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం రూ.1.30కోట్ల వ్యయంతో ఫంక్షన్ హాల్ నిర్మించి గ్రామ పంచాయతీకి అంకితం చేశారు. ఈ మేరకు శుక్రవారం హోమం నిర్వహించి ఫంక్షన్ హాల్ ప్రారంభించారు. మాధవరెడ్డి ప్రాథమిక విద్య స్థానికంగా పూర్తి చేసిన అనంతరం హైదరాబాద్ వెళ్లి అక్కడే బిల్డర్‌గా స్థిరపడ్డారు. అప్పుడప్పుడూ గ్రామానికి వచ్చిపోయే క్రమంలో జన్మనిచ్చిన ఊరికి ఏదైన చేయాలనే ఆలోచనతో గ్రామస్తులను సంప్రదించాడు. స్థలం కేటాయిస్తే ఫంక్షన్ హాల్ నిర్మించి ఇస్తానని చెప్పగా జీపీ ఆధ్వర్యంలో సుమారు 30 గుంటల భూమిని కేటాయించగా అందులో ఫంక్షన్ హాల్ నిర్మించి ఇచ్చారు. సర్పంచ్ కడారి కృష్ణ, ఉపసర్పంచ్ వెంకటేశ్, గండి యాదగిరి, చిటుకుల అంజయ్య, పలువురి పెద్దల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాయతీకి అప్పగించారు. ఈ ఫంక్షన్ హాల్‌లో ఏదైన కార్యక్రమం చేసుకుంటే గ్రామస్తులకు రూ.6వేలు, ఇతర గ్రామాల వారికి రూ.8వేల రుసుం వసూలు చేసేలా నిర్ణయించారు.



వడిచర్లలో రూ. 1.30 కోట్లతో నిర్మించిన ఫంక్షన్ హాల్

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేష్ (S.R) : 9849921793 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R) : 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O) : 9032782191